విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర-ముసునూరు: ముసునూరు మండలం బలివే గ్రామంలో ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో పూర్ణ కుంభంతో ఆలయ ఈవో ఎల్లా ప్రగడ విశ్వేశ్వర శర్మ, ఆలయ పురోహితులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం కలెక్టర్ దంపతులకు ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం గావించారు. ఆలయ ఈవో విశ్వేశ్వర శర్మ స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ దంపతులకు అందజేశారు. తదుపరి మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు దర్శనానికి చేసిన ఏర్పాట్లను నూజివీడు సబ్ కలెక్టర్ ఇన్‌చార్జి అపూర్వ భరత్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, నూజివీడు డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్, తహసీల్దార్ దాసరి సుధా నాగరాజు, ఎంపీడీవో జి. రాణి, సర్పంచి రావు ప్రవీణ సుధాకర్, దేవాదాయ తనిఖీ అధికారి సురేష్, ఉత్సవాల అధికారి నాగ నరేష్, ఎస్ఐ కుటుంబరావు, ఈఓపిఆర్‌డి సత్యనారాయణ, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వై.వి.రావు మృతి కార్మిక లోకానికి తీరనిలోటు

విశాలాంధ్ర -భీమవరం: ఆర్టీసీ కార్మికుల నేత నిరాడంబరపరుడు నిజాయితీ పరుడు నిస్వార్ధపరుడు, నిగర్వి వై.వి.రావు మరణం ఆర్టీసీ కార్మిక వర్గానికి తీరని లోటని పలువురు వక్తలు నివాళులర్పించారు. గత రాత్రి విజయవాడలో మరణించిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేత వై.వి.రావు ఆర్టీసీ కార్మికుల గురించి వారి సమస్యలు పరిష్కారం గురించి ఎంతో కృషి చేశారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. సమస్యలు పరిష్కారంలో ఆయన ఎంతో చొరవ తీసుకుకొని వారన్నారు. ఆయన కృషి కి నిదర్శనంగా ఏపీ ఎన్జీఓ ఉద్యోగాల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేస్తూ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం కావడానికి సహకరించాలన్నారు. సంతాపం తెలిపిన వారిలో యూనియన్ అధ్యక్షులు ఆర్.వి.రాజు, డిపో కార్యదర్శి చిన్నమిల్లి శ్రీనివాసులు, కోశాధికారి డి.మురళీకృష్ణ, ఎం.పెద్దిరాజు జి.వి.రావు, ఐ.ఆర్.కే.రాజు, వి.జె.నెహ్రూ, జి.శ్రీనివాస్, మురళి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని పోలవరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు అన్నారు. బయ్యనగూడెం గ్రామంలో రామారావు నివాసం వద్ద ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లో రోడ్ షో నిర్వహించడానికి అనుమతులు ఇచ్చి చివరి నిమిషంలో అనుమతులు లేవని పోలీసులు అడ్డుకోవడం చూస్తుంటే ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న స్వార్థపూరిత చర్యలేనని విమర్శించారు. రాష్ట్రాన్ని పరిపాలించడం లో జగన్ విఫలం చెందారన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జన సందోహాన్ని చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఈ విధంగా అడ్డంకులు కలిగిస్తున్నారన్నారు. మాజీ మంత్రి, టిడిపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కే ఎస్ జవహర్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నేలపై కూర్చోబెట్టడం దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పారేపల్లి నరేష్, టెక్కం సీతారాములు, ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

మామిళ్లపల్లి మృతి కళారంగానికి తీరని లోటు

విశాలాంధ్ర-టి నరసాపురం: సీనియర్ బుర్రకథ కళాకారులు మామిళ్ళపల్లి సుబ్బారావు మృతికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు సబ్బి కనకారావు, ఏలూరు జిల్లా నాయకులు టీవీఎస్ రాజులు శనివారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన మృతి కళారంగానికి తీరని లోటని అన్నారు. టి నరసాపురం మండలం బొర్రంపాలెం లో జన్మించిన ఆయన చిన్నతనం నుండి కళలపట్ల ఆసక్తితో బుర్రకథ కళాకారునిగా భక్తిరసభజన కళాకారునిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అనేకమంది యువకులను కళాకారులుగా తీర్చిదిద్దారని తెలిపారు. బొర్రంపాలెం కు చెందిన బుర్ర కథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ బచ్చు నందకుమార్ తిప్పర్తి వీర బ్రహ్మాచారిలు వీరి వద్ద శిక్షణ పొందిన వారేనని తెలిపారు.

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న వైసీపీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలిస్తుందని టిడిపి కొయ్యలగూడెం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ఉప్పాటి వెంకట్రావు పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు శనివారం నల్ల రిబ్బన్లను ధరించి వైసిపి ప్రభుత్వం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పాటి వెంకటరావు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి హాజరవుతుంటే, పోలీస్ శాఖ ముందు అనుమతి ఇచ్చి, వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని పోలీస్ శాఖ వెనకకు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం, చివరి నిమిషంలో పోలీస్ శాఖ వారు ఇచ్చిన అనుమతిని నిలుపుదల చేయడం చూస్తుంటే అప్రజాస్వామిక చర్య అన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని అన్నారు. మాజీ మంత్రి అని చూడకుండా కొత్తపల్లి జోహార్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం చూస్తుంటే దళితుల ఆత్మగౌరవంపై దెబ్బతీస్తున్నట్లు ఉందని తెలిపారు. దళితులపై జరుగుతున్న దాడులు నిలుపుదల చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, పట్టణ అధ్యక్షులు జ్యేష్ట రామకృష్ణ, పోలవరం నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షులు చాపల చిన్నబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ భాషా, బెల్లాన శ్రీను, రాచూరి మదన్, కర్రీ అన్నవరం, కొడెల్లి వెంకటేష్, శేషారావు, మలిశెట్టి కేసుబాబు, టైలర్ రమణ, కాగితాల గోపి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాకొద్దు బాబోయ్... ఈ పదవులు

గృహ సారథులుగా చేసేందుకు విముఖత

విశాలాంధ్ర బ్యూరో -ఏలూరు: పంచాయతీలలో ఇప్పటికే ఏమాత్రం విలువలు లేకపోవడం అంతా వలంటీర్లు చెప్పుచేతలలో ఉండటం అటు సచివాలయ ఉద్యోగులు, ఇటు వాలంటీర్లు కూడా స్థానిక నేతల మాటలు ఏమాత్రం పట్టించుకునే పరిస్థితి లేకపోగా, గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా గృహ సారథుల పేరుతో మరొక వ్యవస్థ ప్రవేశపెట్టడం సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు తలనొప్పిగా మారింది. ఎన్నికలే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ప్రక్రియ సొంత పార్టీ వర్గాల నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలు నియోజకవర్గాలలో ఈ హోదాలో పని చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. జీతం, విధుల పట్ల స్పష్టత లేకపోవడంతో పేర్లు ప్రతిపాదించినా పని చేసేందుకు ఉత్సాహపడడం లేదు. వాలంటీర్ల ఆధ్వర్యంలో పనిచేయడం అంటే ఆ పని భారం అంతా తమపై పడుతుందన్న భావనతో చాలామంది వెనుకడుగు వేస్తున్నారు. దీంతో చేసేది లేక చాలా నియోజకవర్గాలలో స్థానిక నేతలు తోచిన పేర్లు ఇచ్చి చేతులు దులుపు కున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించినప్పుడు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు గైర్హాజరవుతుండ డంతో నేతలు బుజ్జగించి వచ్చేలా పని చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నియోజకవర్గ పరిధిలోని సచివాలయానికి ఇద్దరు పురుషులు, ఒక మహిళను కన్వీనర్లుగా నియమించడంతోపాటు, ప్రతి వాలంటీర్ పరిధిలో ఒక పురుషుడు, మహిళను గృహసారథులుగా నియమించడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిన సంగతి తెలిసిందే. ప్రతి సచివాలయ పరిధిలో అందరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో వీరిని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నా వాస్తవానికి వీరి సేవలు రానున్న ఎన్నికలలో ఉపయోగించుకోవడమే ప్రధాన ఉద్దేశం అన్నది జగమెరిగిన సత్యం. ఈ నియమాలకు అనుకున్నంత స్పందన లేకపోవడంతో స్థానిక నేతలు అందుబాటులో ఉన్న పేర్లు పంపించి జాబితా పూర్తయ్యింది అనిపించారన్న ప్రచారం జరుగుతోంది. నచివాలయ కన్వీనర్ల విషయంలో ఒకటి రెండు చోట్ల నేతలు పోటీ పడినప్పటికీ గృహసారథుల విషయంలో మాత్రం కనీస స్పందన కరువైందని వైసీపీ నేతలే వాపోతున్నారు. సర్పంచ్ గా ఎటు విలువ లేదని కనీసం సచివాలయం కన్వీనర్లుగా ఉంటే అయినా కొద్దిగా విలువ ఉంటుందని భావించిన కొన్నిచోట్ల సచివాలయ కన్వీనర్లుగా స్థానిక సర్పంచులు తమ పేర్లు ఇచ్చుకున్నట్లు సమాచారం.

జీతం, విధులపై కొరవడిన స్పష్టత

సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల నియామకాలలో స్పందన రాకపోవడానికి కారణం జీతం, విధుల నిర్వహణపై స్పష్టత లేకపోవడమే అని తెలిసింది. రూ.5వేలు ఇచ్చి వలంటీర్లతో బండ చాకిరీ చేస్తున్నారని, వలంటీర్ల ఆధీనంలో పనిచేయడం అంటే ఆపని అంతా తమపై పడుతుందని భయంతో చాలామంది ఈ పోస్టులకు ముందుకు రాలేదని అంటున్నారు. దీనికి తోడు జీతం ఎంత అనేది తెలియకుండా సేవలు ఏం చేయగలమని చాలామంది ముందుకు రాలేదని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

పేర్లు ఇచ్చారే గాని స్పందన లేదు...

సచివాలయ కన్వీనర్లు గృహ సారథుల నియమాకానికి పేర్లు ఇచ్చారు తప్పితే వారిలో చాలామంది నుంచి స్పందన కనిపించడం లేదని అధికార పార్టీ నేతలు వాపోతున్నారు. సచివాలయ కన్వీనర్లు గృహ సారథులతో సమావేశం నిర్వహిస్తున్న నేతలు సమావేశాలకు రావాలని ఫోన్లు చేస్తున్న ఏమాత్రం స్పందించడం లేదంటున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి వేసి ఈ ప్రయోగాలు ఏమిటని అధికార పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు విమర్శిస్తున్నారు.

బీజేపీ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర -కుక్కునూరు: కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ఒక్కొక్కటిగా ప్రైవేటు పరం చేస్తూ అదానీ,అంబానీ వంటి కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్నదని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సిపిఐ కుక్కునూరు మండల కార్యవర్గ సమావేశం సిపిఐ నాయకులు మడిపల్లి రమణయ్య అధ్యక్షతన కుక్కునూరులోని అయితా శంకరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ విధానాలతో భారతదేశం తిరోగమంలో ఉందన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా తయారైందని ఈ స్థితిలో ప్రజలను ఏ మార్చేందుకు మతాన్ని ఎజెండాలోకి తీసుకువచ్చారని అన్నారు. మతం మాటున విధ్వంసం సృష్టిస్తున్నారని, దేశ ప్రజలను మతం పేరుతో చీల్చి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. దేశ సంపదను కొందరు సంపన్నులు కట్టబెట్టేందుకు మోడీ పరిపాలన సాగిస్తున్నారే తప్ప దేశ ప్రజల కోసం కాదన్న వాస్తవం ప్రజలు గుర్తించే రోజు తొందరలోనే ఉందని అన్నారు. మోదీ విధానాలను వ్యతిరేకించే వ్యక్తులను, సంస్థలను, ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయటం పరిపాటి అయిందని, ఇప్పుడు కొత్తగా మీడియాపై కూడా దాడులు చేయడం ప్రారంభించిందన్నారు. పోలవరం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే మరోసారి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయటం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉందని, దీన్ని ప్రతిఘటించేందుకు కార్మికులు, ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి పోరాటాల్లో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల, మడిపల్లి రమణయ్య, వరసా పాపారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వైవీ రావు ఆకస్మిక మరణం ఉద్యోగ, కార్మిక ఉద్యమానికి తీరని లోటు

విశాలాంధ్ర-ఏలూరు: ఏపి పిటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.రావు శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్‌కు తీరనిలోటని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థలో కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు, ఎంప్లాయిస్ యూనియన్ తరపున అలుపెరగని పోరాటం చేస్తూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి నిరంతర కృషి చేశారని గుర్తుచేసు కున్నారు. సుదీర్ఘ కాలం కార్మికోద్యమంలో సేవలు అందించిన వై.వి.రావు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడానికి జరిగిన పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. డేగా ప్రభాకర్‌తోపాటు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు తమ సంతాపాన్ని తెలియజేస్తూ జోహార్లు అర్పించి,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

ఆర్టీసీ ఉద్యమానికి తీరనిలోటు

విశాలాంధ్ర-భీమవరం: ఆర్టీసీ ఎంప్లాయిన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కార్మిక నేత వైవి రావు హఠాన్మరణంతీవ్ర దిగ్భ్రాంతికి, వేదనకు గురిచేసిందని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. ఆర్టీసీ కార్మిక ఉద్యమాలలో వైవి రావు పాత్ర విస్మరించలేనిదన్నారు. నిరంతరం ఉద్యోగ, కార్మిక పోరాటాలలో ఉంటూ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం అన్నారు.వైవి రావు మృతి ఆర్టీసీ, కార్మిక ఉద్యమాలకు తీరని లోటన్నారు. వైవి మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

ఏఐటీయూసీ సంతాపం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి.రావు ఆకస్మికమృతి కార్మికోద్యమానికి తీరనిలోటని ఏఐటియుసి నాయకులు తీవ్రసంతాపం వ్యక్తంచేశారు. ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియాకమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు , ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. లక్ష్మీనారాయణ , మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు , ఏరియా అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ , ప్రధానకార్యదర్శి పొలిరాతి ఆదినారాయణ శనివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవి రావు శుక్రవారం రాత్రి విజయవాడలో గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూయడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని వారు ఆ ప్రకటనలో తెలిపారు. వైవి.రావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

కార్మికులకు వైవీరావు సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - కామవరపుకోట : ఆర్టీసీ ఎంప్లాయిన్ యూనియన్ సీనియర్ నాయకులు వైవి రావు మృతికి సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, కంకిపాటి బుచ్చిబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. ఎంప్లాయిన్ యూనియన్ గుర్తింపుకోసం తనదైన ప్రత్యేక శైలిలో కార్యాచరణ రూపకల్పనలో ఆర్టీసీ కార్మికులకు సేవలందించారని అన్నారు. వై.వి.రావ్ మృతికి ఏఐటియుసి నాయకులు చలమల శ్రీనివాసరావు, నేను దుర్గారావు, నల్లమోతుల అప్పన్న, ఎం. సత్యనారాయణ, తదితరులు సంతాపం తెలిపారు.

శివరాత్రి పూజలు



విశాలాంధ్ర - లింగపాలెం : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లింగపాలెం మండలంలోని ప్రసిద్ధిగాంచిన ధర్మాజీగూడెం, ఆశన్నగూడెం శివాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రంతా శివజాగారం చేశారు. కుటుంబ సమేతంగా భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

20న సీపీఐ ప్రతినిధి బృందం చింతలపూడి ఎత్తిపోతల పథకం సందర్శన

విశాలాంధ్ర-ఏలూరు: సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా ఈనెల 20వ తేదీన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ సారధ్యంలో సిపిఐ రాష్ట్ర బృందం చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పరిశీలనకు వస్తున్నారని, కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా నిర్మించలేదన్నారు. గతంలో మధ్యలో ఆగిపోయిన ప్రాజెక్టుల విషయంలో కూడా కక్షపూరిత ధోరణితో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని విమర్శించారు. సాగు నీటి ప్రాజెక్టుల పరిశీలనకు సిపిఐ రాష్ట్ర బృందం ఈనెల 13వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను సందర్శిస్తుందని దానిలో భాగంగానే ఈనెల 20వ తేదీన పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పుల్లూరి సోమశేఖర్, తోర్లపాటి బాబు, ఏపి రైతు సంఘం చింతలపూడి మండల కార్యదర్శి దొంతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏఐటీయూసీ జిల్లా కన్వీనింగ్ సమావేశం

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లా ఏఐటీయూసీ కన్వీనింగ్ కమిటీ సమావేశం ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఉదయం గం. 10లకు జరుగుతుందని ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు, అతిథిగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పాల్గొంటారని తెలిపారు. కన్వీనింగ్ కమిటీ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు.

సర్రాజు మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-భీమవరం: క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పాతపాటి సర్రాజు మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా సమితి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ సర్రాజు ఉండి శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు.పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సర్రాజు నియోజకవర్గం,జిల్లా ప్రజల మన్ననలు పొందారన్నారు.జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చురుగ్గా వుండే సర్రాజు ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమన్నారు. సర్రాజు మృతి జిల్లాకు తీరని లోటని పేర్కొంటూ నివాళులర్పించారు.

సర్రాజు మృతి తీరనిలోటు

విశాలాంధ్ర - నిడమర్రు: పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు , ప్రస్తుత రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు (72) అకాల మృతి అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శనివారం సర్రాజు మరణానికి చింతిస్తూ భీమవరంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ రాజకీయాల్లో సీనియర్ నాయకుడని రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉండి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా సర్రాజు పనిచేసి అన్ని వర్గాల ప్రజలు మెప్పు పొందే వారని అన్నారు. అలాంటి వ్యక్తి ప్రజలకు దూరమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

మారంపల్లిలో గ్యాస్ లీక్

- అగ్ని ప్రమాదం
- రూ.6 లక్షల ఆస్తి నష్టం
- ప్రాణాలతో బయటపడ్డ కుటుంబం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్: వంట గ్యాస్ లీక్ కావడంతో మారంపల్లి గ్రామంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగిందని ఫైర్ సిబ్బంది ఐ ఎన్‌వి శ్యామ్ కుమార్ శనివారం తెలిపారు. ఈ ప్రమాదంలో పెంకుటిల్లు పూర్తిగా దగ్ధం అయ్యిందని తెలిపారు. గ్యాస్ లీక్ అయిన విషయాన్ని గమనించని కుటుంబ సభ్యులు రోజువారి వంట పనిలో భాగంగా గ్యాస్ పొయ్యి వెలిగించేందుకు ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయని స్థానికులు తెలిపారు. దీంతో మొండి రాజా గణేష్, సుబ్బలక్ష్మి దంపతులు తమ కుమార్తె,కుమారుడుతో కలిసి బయటకు పరుగులు తీశారు, ఇల్లు అంతా మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉన్న బంగారం, ధనం, తోపాటు సర్టిఫికెట్లు ఆధార్ కార్డులు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఐ ఎన్ వి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో సకాలంలో చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రాణాలు దక్కించుకుని కట్టు బట్టలతో బయటపడ్డ అగ్ని ప్రమాద బాధితులు మొండి రాజా గణేష్ సుబ్బలక్ష్మి దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కుమార్తె వివాహం కోసం తీసుకొచ్చిన డబ్బులు, బంగారం మంటల్లో కాలిపోవడంతో సుమారు రూ.6 లక్షల వరకు ఆస్తి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ చిట్టిబాబు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు వసతి, కిరాణా సరుకులు, వంటసామగ్రి ఏర్పాటు చేశారు.

28వ సారి రక్తదానం చేసిన వాసు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: స్థానిక సాయి సంజీవని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వబిలిసెట్టి రాజేశ్వరి కు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది. విషయం తెలిసి ఏఐటీయుసి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధి కారి తాడికొండ శ్రీనివాసరావు (వాసు) శనివారం రక్తదానం చేశారు.వాసు రక్తదానం చేయడం ఇది 28 వ సారి.రక్తదానం చేసిన వాసును ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

ఎమెల్యే హామీ ఇస్తేనే సెల్ టవర్ దిగుతా

విశాలాంధ్ర -కైకలూరు : ఇటీవల కైకలూరు లో నూతనంగా ఇచ్చిన జగనన్న విలేజ్ లో ఇంటి పట్టా ఇచ్చారు కానీ ఇంటి నిర్మాణానికి మెటీరియల్ ఇవ్వాలని ఓ వ్యక్తి సెల్ టవరెక్కిన సంఘటన కైకలూరులో చోటు చేసుకుంది. కైకలూరు ఫైర్ స్టేషన్ ఎదురుగా అద్దె ఇంటిలో నివాస ముంటున్న జే.వసంతరావు, తన భార్య, ఇద్దరి పిల్లలతో నివాస ముంటున్నారు. అతనికి ప్రభుత్వం ఏలూరు రోడ్డు లోని జగనన్న గ్రీన్ విలేజ్ లో రెండేళ్ల క్రిందట స్థలం కేటాయించారు. అప్పటి నుండి నేటి వరకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి మెటీరియల్ ఇవ్వక పోవడం తో అధికారుల చుట్టూ తిరిగి మనస్తాపం చెందాడు. ఈ నేపథ్యం లో తన నివాసానికి సమీపంలోనే ఉన్న సెల్ టవర్ ఎక్కి స్థానిక ఎమ్మెల్యే వచ్చి ఇంటి నిర్మాణానికి మెటీరియల్ ఇస్తానని హామీ ఇస్తేనే దిగుతానని, లేకపోతే పైనుండి దూకి వేస్తానని అంటున్నాడు.టవర్ కు సమీపంలోనే ఉన్న ఫైర్ సిబ్బంది, వసంతరావు భార్య ఎంత బ్రతిమలాడినా క్రిందకు రావడం లేదు. ఎమ్మెల్యే వస్తేనే దిగుతా నా సమస్యను పరిష్కారిస్తేనే ఇక్కడ నుండి దిగి వస్తా అంటు బెదిరించాడు.ఫైర్ సిబ్బంది వలలు నిచ్చెనలు ఏర్పాటు చేసారు. స్థానికులు ఎమెల్యే రాకుండానే వచ్చారంటూ చెప్పగానే కిందకు దిగాడు. దీంతో ఎటు వంటి ప్రమాదం జరగ లేదు.

రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర -నూజివీడు : రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తోందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నూజివీడు శ్రీనివాస సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వరాజ్యాంగ విరుద్ధ చర్యలను నిరసిస్తూ వినతి పత్రాన్ని అందించి రోడ్ పై బైఠాయించి నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రంగా పనిచేస్తూ శాంతిభద్రతలకు పరిరక్షణకు చర్యలు తీసుకోవలసిన పోలీస్ ఇతర శాఖల అధికారులు ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు లొంగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సభకు అనుమతి ఇచ్చిన పోలీసులు సాయంత్రానికి అనుమతి లేదంటూ పేర్కొనడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం వారిపై లాఠీచార్జ్ చేయడం సరైందికాదన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ తొత్తులుగా వ్యవహరిస్తున్న కొందరు పోలీసులు భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదన్నారు. నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, టౌన్ పార్టీ అధ్యక్షులు మలి శెట్టి జగదీష్ , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చలసాని గోపాలకృష్ణ , కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్, నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ (నాని), రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వణ కార్యదర్శి గద్దె రఘుబాబు, తుక్కులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నె సురేష్, పట్టణ కమిటీ నాయకులు తిరుమల శెట్టి ప్రదీప్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్ళకుగంతలతో మోరంపూడి వినూత్న నిరసన

విశాలాంధ్ర- చాట్రాయి : ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని కోరుతూ టిడిపి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి లో ప్రభుత్వ పోలీసు అనుమతితో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేస్తున్న చంద్రబాబు పర్యటనను అడ్డుకొని, ఆయన వాహనాలకు లారీ అడ్డు పెట్టి, టీడీపీ కార్యకర్తల పై లాఠీ ఛార్జ్ చేసి, మీటింగ్ సమయంలో కరెంట్ తీసేసి, జనరేటర్ నూ ఆపేసిన పోలీసుల తీరును నిరసిస్తూ. శనివారం చాట్రాయి మండలం, చనుబం డ గ్రామంలో డా.బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మోరంపూడి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించి, రాజ్యాంగ విలువలను కాపాడే సద్బుద్ధిని జగన్ రెడ్డి కి ప్రసాదించమని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నల్ల జెండాలు పట్టుకుని, కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరసా శ్రీను, మోదుగు ముత్తయ్య, ఫిరంగి పుల్లయ్య, కంచు శ్రీను, గిరి, మల్లయ్య, వెంకయ్య, మోదుగు చిన్నా, విస్సంపల్లి ప్రసాద్, మో రం పూడి రమేష్, నాగుల సాయి, గుడిమల్ల బ్రహ్మయ్య, గవర శ్రీను, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - జగ్గంపేట : మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలు, కోనేరులు, సెలయేరులు జనాలతో నిండిపోయాయి శివుడు ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అంటారు. అన్నట్టుగా ఆ మహా శివుని కృపాకటాక్షాల కోసం తెల్లవారుజాము నుండి పిల్లలు, పెద్దలు పుణ్య స్థానానికి బయలుదేరారు. పలు దేవాలయాలకు వెళ్లే మార్గ మధ్యలో భక్తులు కోసం ప్రసాదాలు, పులిహోర, మజ్జిగలు దాతలు భక్తులకు అందజేశారు. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ శివరాత్రికి గొప్ప విశేషం ఉన్నది 144 సంవత్సరముల క్రితం వచ్చిన ఘడియలు ఈ సంవత్సరం వచ్చాయి. అది మహాశివరాత్రి, శనివారం శనిత్రయోదశి కలసి రావడం గొప్ప విశేషం. అందువల్ల చాలామంది శనీశ్వరునిక "అభిషేకములు అలాగే ఆ మహా శివునికి అభిషేకములు పుణ్య స్థానాలతో శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. కొన్నిదేవాలయాల్లో గంటల తరబడి క్యూలైన్లో దర్శనానికి భక్తులు వేచి ఉండవలసి వచ్చింది. ఆ మహాదేవునికి నామస్మరణ హర హర శివ శివ శంభో శంకర అంటూ భక్తులు ఎంతో ఆనందంతో నామస్మరణ చేసుకుంటూ దర్శనాలు చేసుకున్నారు. మరికొన్ని దేవాలయాల్లో తెల్లవారులు భజన కార్యక్రమం నిర్వహించి శివరాత్రి జాగరణ పూర్తి చేశారు.

సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: మహాశివరాత్రి సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో ఒకటైన భీమవరం గునుపూడి లోని శ్రీసోమేశ్వర జనార్ధన స్వామివారిని, అమ్మవార్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఆ మహాదేవుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ముందుగా ఓ అజ్ఞాత భక్తుడు స్వామివారికి 260 గ్రాముల బంగారంతో తయారుచేసిన హారమును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా స్వామి వారికి అలంకరణ చేశారు. అనంతరం వెంకటేశ్వర సీ ఫుడ్స్, ట్రేడర్స్ అధినేతలు ఆలపాటి తులసి వెంకటరమణ, ప్రీయతమ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పుణ్యక్షేత్రాలు వద్ద భక్తులకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పంచారామ క్షేత్రంలో ఒకటైన ఈ సోమేశ్వర జనార్ధన స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుండి కూడా వస్తున్న నేపథ్యంలో దాతలు మజ్జిగ పంపిణీ చేయడం దైవ కార్యక్రమమని అన్నారు. తదనంతరం వీరమ్మ పార్క్ వద్ద వెలిసిన శ్రీ భోగ లింగేశ్వర స్వామి వారిని కూడా ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ కుటుంబ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు గ్రంధి రవితేజ దంపతులు కూడా పాల్గొన్నారు.

బలివే రామస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరుజిల్లా బలివే రామస్వామి ఆలయంలో హర హర మహాదేవ శంభో శంఖ రా అంటూ భక్తుల శివనామ స్మరణతో శనివారం ఆలయం మారుమ్రోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి, రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకట రమణతో కలిసి బలివే రామస్వామిని దర్శించి పూజలు చేశారు. ఎన్నో ఏళ్లకు అరుదుగా శనివారం శని త్రయోదశి కలయికతో రెండూ ఒకేసారి రావడం అదేరోజు మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కావడం భక్తుల పాలిట అరుదైన వరంగా మారింది.దీంతో భక్తులు శనివారం బలివే రామలింగేశ్వర స్వామిని దర్శించడానికి లక్షల్లో తరలి వచ్చారు.బలివే అంతా భక్తులతో శనివారం కిట కిటలాడింది. తమ్మిలేరులో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి బలివే ఉత్సవాలకు వచ్చిన 30 వేల మంది భక్తులకు అల్పాహార విందు ప్రారంభించి స్వయంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ తో పాటు నియోజక వర్గ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొని భక్తులకు సేవలందించారు.

మీనాక్షి సుందరేశ్వర స్వామి ఆలయంలో పూజలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మహాశివరాత్రి సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో వేంచేసి ఉన్న మీనాక్షి సుందరేశ్వర స్వామి శివాలయం వద్ద గ్రామానికి చెందిన సాయి దుర్గ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ కంభంపాటి రాజేష్ స్వామి వారి ఆలయం ముందు 8 అడుగుల ఎత్తు గల అంబికా అగర్బత్తిని వెలిగించి ప్రదర్శన గా ఉంచారు. అనంతరం భక్తులు స్వామివారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర -కుక్కునూరు : మహాశివరాత్రి పర్వదినాన కుక్కునూరు మండలం లోని పలు శివాలయాలు శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి. కౌండిన్యముక్తి గ్రామంలో స్వయంభుగా వేంచేసి ఉన్న శ్రీ కౌండిన్య ముక్తేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం నుంచి భక్తులు పోటెత్తారు.అదే విధంగా పెద్ద రావి గూడెం గ్రామంలోని కేదారేశ్వర ఆలయంలో, కుక్కునూరులోని కుక్కుటేశ్వరాలయంలో భక్తులు తెల్లవారుజాము నుండే పోటేత్తారు శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి 144 సంవత్సరాల కొకసారి వస్తుందని పండితులు చెబుతున్నారు. దీంతో భక్తులు ఈ రోజున పరమాత్మ శివునికి అభిషేకం, బిల్వార్చన, తైలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు శివనామ స్తోత్రాలు పఠించుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శని త్రయోదశి కూడిన మహాశివరాత్రి రోజున చేసే దానధర్మాలకు వ్రతాలకు జాగారాలకు ఉపవాస దీక్షలకు ఎంతో ఫలితం ఉంటుందని భక్తుల భావన. మండలంలోని శివాలయాలన్ని గోదావరి పరివాహ ప్రాంతం కావడంతో భక్తులు నదీ స్నానాలు చేయడం జరుగుతుందని భావించిన ఆలయ కమిటీలు, పోలీసులు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా గోదావరి నదిలో భక్తులు లోతైన ప్రాంతంలోకి వెళ్ళకుండా స్నాన ఘట్టాలకు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర - కలిదిండి: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం మండలంలోని కలిదిండి, వెంకటాపురం, గొల్లగూడెం, కోరుకొల్లు, కలిదిండి శివారు భోగేశ్వరలంకలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భోగేశ్వర స్వామి కళ్యాణానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్నారు. భక్త జన సంద్రంతో బోగేశ్వర స్వామి ఆలయం కిటకిటలాడింది. భోగేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే జయమంగళ. వెంకటరమణ, పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు.భోగేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 8 గంటలకు తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సిఐ వైవిఎల్ నాయుడు, ఎస్ఐ మణి కుమార్ ఆధ్వర్యంలో 150 మంది ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

నియంత పాలనకు చమర గీతం పాడాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్రంలో నియంత పాలనకు చమర గీతం పాడాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. అనపర్తిలో పోలీసులు చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మక్కినవారిగూడెం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అనపర్తి రోడ్డు షోలో ఉన్న చంద్రబాబు పర్యటనకు ముందుగా అనుమతులు ఇచ్చి చివరి నిముషంలో అనుమతులు లేవని అనడం దారుణం అన్నారు. చంద్రబాబు సభలకు వస్తున్న జనసందోహంను చూసి ఓర్వలేక జగన్మోహనరెడ్డి పోలీసులు చేత అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, ఆచంట సూర్యనారాయణ, సర్పంచ్ మెతుకుమిల్లి గోపాలరావు, పిన్నమనేని మధు, జోనుబోయిన సోంబాబు, గండబోయిన శ్రీను,పెద్ది నసత్యనారా యణ, వాసిరెడ్డి రామకృష్ణ, కాసన్ననేని మాధవ రావు, చంద్రం, మోదుగు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కుండలేశ్వరుని దర్శించుకున్న మంత్రి విశ్వరూప్

విశాలాంధ్ర - కాట్రేనికోన : శివరాత్రి సందర్భంగా మండలంలోని శైవ దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి. గోదావరి నది పాయల్లో పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రసిద్ధి చెందిన కుండలేశ్వరం శైవక్షేత్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బేబీ దంపతులు కుండలేశ్వరుని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే మాగసాని తిప్ప దీవిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల దంపతులు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ దంపతులు కాలభైరవ స్వామిను దర్శించుకుని పూజలు చేశారు. కుండలేశ్వరం ఆలయంలో ముమ్మిడివరం జనసేన పార్టీ ఇన్చార్జి పితాని బాలకృష్ణ కుండలేశ్వరం స్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ జనసేన పార్టీ కార్యకర్తలు భక్తులకు మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. మాగసాని తిప్ప, సముద్రపు మొగ వద్ద, కుండలేశ్వరం, పల్లంకురు గౌతమీ నది తీరంలోనూ భక్తులు పుణ్య స్నానాలు చేసి ఆలయాల్లో పూజలు చేశారు. చెయ్యూరు, కాట్రేనికోన, పల్లం కురు, నడవపల్లి ఆలయాలలోనూ భక్తుల శివ పూజలు చేశారు. మాగసాని తప్ప, కుండలేశ్వరం ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగాఅలంకరించారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని శివకాశీపురం, కట్కూరులో గల శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు శివాలయాల్లో పోటెత్తారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అన్న సమారాధన, మంచినీరు, వైద్యం తదితర పలు వసతులను ఏర్పాట్లు చేశారు. వివిధ శాఖల అధికారులు అక్కడే ఉండి ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు ఇస్తూ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

దాతల సహకారం : కట్కూరు శివాలయానికి వచ్చిన వేల మంది భక్తులకు వేలేరుపాడుకు చెందిన రాము మెడికల్స్ వారి ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ అందించారు.

శివాలయాలు భక్తులతో కిటకిట

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండలం లో శివరాత్రి సందర్భంగా గోదావరి నది తీరంలో గల పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. త్రయోదశి, శనివారం తో కూడిన పర్వదినం కావటం వలన భక్తుల రద్దీ ఎక్కువైంది. తాళ్ళపూడి లోని ఉమామహేశ్వరస్వామి ఆలయం లోను, ప్రక్కిలంకలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలోను, పెద్దేవం ఛాయా సోమేశ్వర స్వామి ఆలయం లోను, వేగేశ్వరపురం లో. ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో, బల్లిపాడు శివాలయం ల్లోను భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. మనవసేవే మాధవ సేవ అంటూ శివరాత్రి సందర్భంగా తాడిపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు, ప్రక్కిలంక గ్రామాల ఏటిగట్టు పే ఆయా గ్రామాల నాయకులు, యువకులు, విద్యార్థులు పట్టిసీమ వెళ్లి వచ్చే భక్తులకు మజ్జిగ,మంచి నీరు, పులిహోర పంపినిచేశారు.

శివ నామస్మరణతో మారుమ్రోగిన ఈశ్వర ఆలయాలు

విశాలాంధ్ర - రాజానగరం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఈశ్వరఆలయాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి.ప్రస్తుత ఏడాది శివరాత్రి శనివారం రావడంతో మరింత శోభ సంతరించుకుంది.ఈ సందర్భంగా రాజానగరంలోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజలింగేశ్వర స్వామి,శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంనికి వేకువజాము నుంచే భక్తులు,మహిళలు పోటెత్తారు.ఉదయం నుండి ఆలయ అర్చకులు కొడమంచిలి శ్రీనివాస్, కొడమంచిలి బాబీ ఆధ్వర్యంలో అయ్యవారికి,అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు తిరిగి ప్రత్యేక పూజలు,లింగోద్భవ కాలంలో పూజలు,హారతులు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు..రాత్రి సమయంలో మహిళలు శివలింగం,ఓం నమశివయ ఆకృతిలో దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా తూర్పు గానుగూడెం గ్రామంలోని శివాలయంలో అర్చకులు శర్మ నేతృత్వంలో ప్రత్యేక శోభ సంతరించుకుంది. దీంతో ఉదయం నుండి అర్ధరాత్రి వరకు శివనామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాగ, భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం నుండి రాజానగరం రహదారి వరకు ప్రతి గ్రామంలో అడుగడుగునా అన్నదానాలు,ప్రసాదాలు వితరణ,మజ్జిగ,పండ్ల రసాలు పంపిణీ చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన పంచారామ క్షేత్రం

విశాలాంధ్ర - సామర్లకోట : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సామర్లకోట చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి (పంచారామ క్షేత్రం) ఆలయం శివనామ స్మరణతో మారు మోగి పోయింది. అర్ధరాత్రి నుండి భక్తులు ఆలయ పుష్కరణలో స్థానమాచరించి శివుడు దర్శనానికి బారులు తీరారు. అర్ధరాత్రి పిఠాపురం రాజావారి గోత్రనామాలతో స్వామి వారికి అభిషేక పూజలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి భక్తుల దర్శనార్థం అనుమతి ఇవ్వగా అర్ధరాత్రి నుండి రాత్రి పది అయ్యేవరకు ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ ఈవో నాగమల్లేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, సభ్యులు, భక్తులకు దర్శనాలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసుల సహకారంతో క్యూ లైన్‌లో భక్తులను దర్శనార్థం పంపించారు. దర్శనం అనంతరం ఆలయ బయట ఆవరణలో వాసవి యూత్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సుమారు 15 వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వాసవి యూత్ సభ్యులు భారీగా పాల్గొని భక్తులకు ఏ విధమైన లోటు రాకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు.

బదిరెడ్డి ఇంట మహా అన్నదానం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండల వైకాపా ఇన్చార్జ్ మూడవ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు గృహంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐదు వేల మంది భక్తులకు మహాన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గోవిందబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు తమ గృహమునందు భక్తులకు అన్నదాన కార్యక్రమం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. ఇందులో భాగంగా శనివారం 5000 మంది భక్తులకు ఆకలి తీర్చడం ద్వారా ఆ పరమశివునికి అనుగ్రహం పొందగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కాల లక్ష్మణరావు, జువ్విన వీర్రాజు, ముచ్చర్ల విజయ రమేష్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మహాశివరాత్రి పురస్కరించుకుని మండలంలోని పలు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ముమ్మిడివరం శ్రీ ఉమా సురేశ్వర స్వామి, కుండలేశ్వరం శ్రీ పార్వతి కుండలేశ్వరస్వామి, ఠాణేలంక శ్రీ పార్వతీ సమేత సోమేశ్వర స్వామి, కోమనపల్లి, అన్నంపల్లి, చిన్న కొత్తలంక, అయినాపురం, క్రాప చింతలపూడిపాలెం

మరియు మండల పరిధిలోని శైవ క్షేత్రాలు హర హర మహాదేవ శంభో శంకర శివనామ జపంతో ఆలయాలు మార్మోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

చరిత్ర కలిగిన శివాలయం

విశాలాంధ్ర - కరప : మహాశివరాత్రి సందర్భంగా కాకినాడ రూరల్ కరప మండలం అరట్లకట్ట గ్రామం శివాలయంలో శివ నామస్మరణతో మారుమోగాయి, వేకువజామునుంచే స్వామివారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శివాలయం అర్చకులు కొంతేటి సూర్యదత్త శివకుమార్ ఆధ్వర్యంలో ఆ మహా శివునికి అభిషేకాలు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి తమ మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ సేవకులు పరివేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివకుమార్ మాట్లాడుతూ సుమారు 600 వందల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని ఆనాటి రాజుల కాలంలో పెద్దాపురం గ్రామం నుండి పాలించిన శ్రీ రాజ వత్సవాయి తిమ్మ జగపతి మహారాజు నిర్మించారన్నారు. ఈ ఆలయ మనుగడ కోసం వారి భూములను కొంత్త స్వామివారికి రాసిచ్చారన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి వారికి నిత్యం పూజలు, అభిషేకాలు జరుగుతున్నాయని అన్నారు, ఈ ఆలయం ఎండోమెంట్ ఆధ్వర్యంలో నడుస్తుందని తెలిపారు.

శివాలయాల వద్ద అన్నదానం

విశాలాంధ్ర - రౌతులపూడి : రౌతులపూడి మండలంలోని శివాలయాలు భక్తుల శివ నామస్మరణతో మారుమ్రో గాయి. మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలకు భక్తులు పోటెత్తారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రౌతులపూడి శివాలయంలో శివుని పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే శివునిగా రౌతులపూడి శివాలయానికి ప్రసిద్ధి. పురాతన కాలము నుండి ఉన్న బావినీళ్లకు ఒక ప్రత్యేకత ఉండటంతో పరిసర గ్రామాల నుండి వచ్చిన మహిళలు, పురుషులు ఉన్నవారు, లేనివారు అనే బేధం లేకుండా బావి నీళ్ళతో ఆలయం వద్ద స్నానాలు చేసి శివుని దర్శించుకున్నారు. మండలంలోని సోంగవరం గ్రామంలో వెలసిన స్వయంభు నాగలింగేశ్వర స్వామి శివాలయం తక్కువ కాలంలోనే ఎక్కువ ప్రసిద్ధి పొందడంతో పరిసర గ్రామాల భక్తులే కాక దూర ప్రాంతం నుండి కూడా వచ్చి శివున్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీలు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

శివ నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసిమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు.మహాశివరాత్రి సందర్భంగా కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అంగర, కంద్రిఖ తదితర గ్రామాలలో కొలువైనశివాలయాల్లో తెల్లవారు ఝామున నుండే భక్తులు తాకిడి పెరిగింది. భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి హరహర మహా దేవ అంటూ శివాలయంకు చేరుకున్నారు. ఇక అంగర లో కంద్రిఖ గ్రామంలో పొలాలు మధ్య వెలసిన ఉయ్యాల జంపాల శైవ క్షేత్రంలో త్రయంభకేశ్వరస్వామి దర్శనానికి వేకువ జామునేఅధిక సంఖ్యలోభక్తులు క్యూ కట్టారు. టేకి నుండి అంగర వెళ్ళే ఆర్ అండ్ బీ రోడ్ ప్రక్కన గల ఉయ్యాల జంపాల రహదారి భక్తులతో కిక్కిరిసి పోయింది. కిలో మీటర్ పొడవు గల ఉయ్యాల జంపాల రహదారి కార్లు, ఆటోలుతోట్రాఫిక్ జామ్ అవుటచే, త్రయంభకేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఎంపీచింతా అనురాధ తోట పృథ్వీరాజ్ జడ్పిటిసి పుట్టపూడి అబ్బు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో కాలి నడకన చేరుకున్నారు. ఆలయ సిబ్బంది మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు.

మార్చి 2న విజయవాడలో జరిగే మహా ధర్నాకు తరలిరండి

విశాలాంధ్ర -ఇబ్రహీంపట్నం : జగనన్న ఇంటికి 5 లక్షలు ఇవ్వాలని టిట్కో యిళ్ళను సత్వరమే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఇచ్చిన పిలుపుమేరకు మార్చి 2 వ తేదీన టిట్కో, జగనన్న ఇళ్ళ లబ్ధిదారులతో విజయవాడలో జరిగే రాష్ట్ర వ్యాపిత మహా ధర్నాకు పేదలంతా వేలాదిగా తరలిరావలసినదిగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, సిహెచ్. కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో శనివారం జరిగిన సభలో సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, జగనన్న ఇంటికి ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చే 1,80,000 రూపాయలు పునాదులకే చాలడం లేదని, కనీసం 5 లక్షలైనా ఇస్తే ఇంటిళ్లపాది శ్రమదానంతో కొంతమేరకు ఇంటిని పూర్తిచేసుకోగలుగుతారని అన్నారు.టిట్కో యిళ్ళ లబ్ధిదారులు వడ్డీలకు అప్పు తెచ్చుకొని 30 వేల నుండి 1,50,000 వరకు సొంత ఇల్లు ఏర్పడుతుందని ఆశతో డబ్బులు చెల్లిస్తే వడ్డీలు పెరిగి అప్పిచ్చిన వారు ఒకపక్క వెంట పడుతుంటే, మరోపక్క బ్యాంకుల నుండి వస్తున్న నోటీసులతో లబ్ధిదారులు సతమతమవుతున్నామని ఆవేదన వెలిబుచ్చుతున్నారని కోటేశ్వరరావు అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులను కలసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు యిళ్ళ నిర్మాణాలు ఏ స్థితిలో ఉన్నాయో వాస్తవ పరిస్థితులను గత రెండు దఫాలుగా పరిశీలించి లబ్ధిదారులతో అర్జీలను తయారు చేయించడం, దీక్షలు చేయడం, అధికారులను కలిసి వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని, చివరి దశగా మార్చి 2న రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలి వచ్చే వేలాదిమందితో మహా ధర్నా జరగనున్నదని, ఎన్టీఆర్ జిల్లా నుండి లబ్ధిదారులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వరరావు, రామయ్య, ముసలయ్య, నాసరయ్య, నాగేశ్వరరావు, మార్తమ్మ, గురవమ్మ, ఆదిమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

ప్రభుత్వ విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

విశాలాంధ్ర - మోపిదేవి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డుకోవడానికి నిరసనగా శనివారం మోపిదేవి ప్రజాశక్తి నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా పాలన నడుస్తుందని ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే సూచనలు ఉన్నాయని ఆరోపించారు. ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులను ప్రతిపక్షాల గొంతులను అణిచివేసే అధికార పార్టీ నిరంకుశ వైఖరిని ఖండించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మోపిదేవి మండల పార్టీ అధ్యక్షుడు నడకుదిటి జనార్ధనరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, రాష్ట్ర %ూ.జ% సెల్ ఉపాధ్యక్షులు పోలిమెట్ల ఏసుబాబు, కొక్కిలి గడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఆర్ బి కే కేంద్రాల అనుసంధానంతో యంత్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి అద్దె ప్రాతిపదికన వ్యవసాయ పరికరాలను అందిస్తుంది కానీ అవి సరిగా అందుబాటులో ఉండడం లేదని గతంలో మాదిరిగానే ప్రతి రైతుకు యంత్ర పరికరాలకు సబ్సిడీని అందజేస్తే బావుంటుందని మండలానికి చెందిన పలువు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.